ప్రచురణార్హమైన

**భారతదేశపు సర్వోన్నత న్యాయస్థానము**

**సివిల్ అప్పీల్లేట్ జూరిస్ డిక్షన్**

**సివిల్ అప్పీలు సంఖ్య – 14739/2015**

**సీనియర్ డివిజనల్మేనేజర్**

**జీవిత భీమా సంస్థ ఇండియా మరియు ఇతరులు ... అప్పీలుదారులు**

**మరియు**

**శ్రీ లాల్ మీనా ... ప్రతివాది**

**సి.ఎ.నెంబర్లు.3138-3141/2019[ ఎస్.ఎల్.పి (సి) నెంబర్లు. 5716- 5719/2016]**

**సి.ఎ.నెంబర్. 10904/2016) తో అనుసంధానమైనది**

**తీర్పు**

**సంజయ్ కిషన్ కౌల్.– న్యాయమూర్తి**

1. ఉద్యోగులు పదవికి రాజీనామా , మేము భారత జీవిత భీమా సంస్థకు చెందిన ఒక ఉద్యోగి , అఖిల భారత జీవిత భీమా సంస్థకు చెందిన ఒక ఉద్యోగి. మరియు ఒక ఆంధ్రా బ్యాంక్ కు చెందిన ఒక ఉద్యోగ సమూహమునకు సంబంధము. పింఛను పథకములు , ఈ సంస్థలకు సంబంధించి అములులో లేనపుడు, ఈ ఉద్యోగులు రాజీనామా చేసినారు. పింఛను పథకములు తదుపరి కాలంలో అమలు లోనికి వచ్చినవి , కానీ గడిచిన కాలానికి వర్తింపుతో కూడి ఈ విధంగా తలెత్తిన ప్రశ్న ఏమనగా, పింఛను స్కీము అమలు తేదీ ముందుగా , కానీ స్కీము ప్రకటన తేదీకి ముందుగా , ఉద్యోగానికి రాజీనామా చేసిన ఈ ఉద్యోగులు , ప్రశ్నించబడుతున్న పింఛను పథకం లబ్ధికి అర్హులేనా

అన్నది ప్రశ్న. ఈ కోర్టు ద్విసభ్య ధర్మాసనం, ఈ కోర్టు వారి న్యాయ పరమైన అభిప్రాయములో విభిన్నత ఉన్నట్లుగా గుర్తించినారు. మరియు ఈ వాజ్యం , త్రిసభ్య ధర్మాసనం పరిశీలించవలసిన అవశ్యకత ఉన్నది. మరియొక అభిప్రాయము కొరకు సి.ఎ.నెం. 14739/2015 లో ఉత్తర్వులు జారీ చేయబడినవి. ఈ విధంగా ఈ వాజ్యం మా సమక్షానికి వచ్చినవి.

2. అతి ప్రధాన విషయం సంబంధించి,వివాద పరిష్కారమునకు, వాస్తవ మూలము, ప్రస్తుత అన్వయము, నిర్ణయించుట సరియైనదని మేము తలుస్తాము , మేము న్యాయ సంబంధిత నియమములు విశ్లేషణ చేస్తాము, ఆ క్రమంలో, మిగితా సంబంధిత కేసులు పరిష్కరిస్తాము.

**సి.ఏ.నెం – 14739/2015**

3. ఈ అప్పీలులో ప్రతివాది అయిన శ్రీ లాల్ మీనా , లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ( క్లుప్తంగా ఎల్.ఐ.సి.) లో ఉద్యోగి. ఇరువది సంవత్సరముల సర్వీసు పూర్తి చేసిన తరువాత , తేదీ: 15-06-1990 నాడు తన యొక్క తన భార్య యొక్క అనారోగ్యం గురించి ఆందోళన వ్యక్త పరుస్తూ , ఈ కారణం వలన, తాను ఐచ్చిక పదవీ విరమణ కోరే అవకాశం ఉన్నదని , ఎల్.ఐ.సి.కి ఉద్దేశించి పత్రం వ్రాయుట జరిగినది. ఈ పత్రానికి స్పందన లేక, శ్రీ లాల్ మీనా, తేదీ: 18-06-1990 నాడు, అదే విషయం తిరిగి ప్రస్తావిస్తూ , ఆ పత్రం వెంబడి వేరొక పత్రం వ్రాయుట జరిగింది. మరొక సారి , కూడా ఎటువంటి స్పందన లేదు. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ , ఇండియా ( ఉద్యోగుల) 1960 నిబంధనలు, నిబంధన, 18 లోబడి ఉన్న, శాసన బద్ధమైన మూడు నెలలు నోటీసులు కాలం నిబంధన మాఫీ చేస్తూ మరియు సత్వర అమలుతో కోరుతూ అంతిమంగా , తేదీ: 14-07-1990 నాడు పదవీ విరమణ పత్రం ఆయన సమర్పించినాడు. తేదీ: 11-01-1991 నాటి పత్రం ద్వారా , ఎల్.ఐ.సి. రాజీనామా ఆమోదం తెలియపరుస్తూ , చట్టబద్ధమైన నోటీసు వ్యవధి మాఫీ చేస్తూ , తేదీ: 14-07-1990 నుండి అమలు ఇచ్చినారు.

4. గమనించవల్సిన అంశము ఏమనగా, ఈ కాల వ్యవధిలో ,శ్రీ లాల్ మీనా గారి ఐచ్ఛిక రాజీనామాకు వర్తింపు చేయ గల పథకం గాని, ఏర్పాటు గాని లేవు శ్రీ లాల్ మీనా గార్కి రావలసిన అన్ని మొత్తములు చెల్లింపబడినది. అన్వయ కాలానికి , అమలులో ఉన్న లాభదాయకమైన పథకం , ఉద్యోగుల నిబంధనలలోని, నిబంధన 76కు లోబడి ఉన్న కాంట్రిబ్యూటరీ ప్రావిడెంట్ ఫండ్పథకము.

5. ఐదు సంవత్సములు కన్నా ఎక్కువ కాలం తదుపరి , తేదీ: 28-06-1995 రోజున , లైఫ్ ఇన్సూరెన్స్ కార్పోరేషన్, ఇండియా, ( ఉద్యోగుల ) పింఛను నిబంధనలు ( క్లుప్తంగా పింఛను నిబంధనలు) , 1995,ప్రకటించుట జరిగినది ,కాని తేదీ: 01-11-1993 నుండి గడిచిన కాలానికి వర్తింపుతో , ఆచరణలోనికి తేబడినది.వ్యతిరేకంగా స్పష్టతతో ఏర్పాటు ఉంటే తప్ప పింఛను రూల్స్ , 3(1) (ఎ) విభాగం యొక్క వర్తింపు తేదీ: 01-01-1986 నాడు లేక తదుపరి ఎల్.ఐ.సి. సర్వీసులో ఉన్నటు వంటి అందరు ఉద్యోగులకు స్కీము వర్తింప చేయుచున్నది. కానీ తేదీ: 01-11-1993 ముందు పదవీ విరమణ మరీ చేసి ఉంటే ,పెన్షను రూల్స్ లో ఏర్పాటైన నిబంధనలు ,ఉద్యోగులు సంతృప్తి పరచి ఉన్నట్లైతేనే.

6. శ్రీ లాల్ మీనా తేదీ : 01-01-1986 తదుపరి సర్వీసులో ఉన్నారు. ఏమైనప్పటికి ఆయన తేదీ: 14-07-1990 వర్తింపుతో కూడి , పదవి రాజీనామా చేసినారు. ఆయన రాజీనామా చేయకుండా ఉన్నట్లైతే, ఆయన సర్వీసులో కొనసాగేవారు , మరియు సంవత్సరం 2000 ఆ ప్రా ంతంలో పదవీ విరమణ జరిగి ఉండేది. తన రాజీనామాకు ముందు , తన కోసం , ఐచ్ఛిక విరమణ ప్రతి పాదన చేస్తూ, ఆయన ప్రయత్నం కూడా చేసియున్నారు ఈ విధంగా శ్రీ లాల్ మీనా గారు , పెన్షన్ రూల్స్ తనకు వర్తింపు చేయాలని అభిప్రాయంతో, ఆ ప్రకారంగా, అభ్యర్ధన చేయగా, తేదీ: 06-04-1996 రోజున ఎల్.ఐ.సి. వారు, ఆయన సర్వీసు నుండి రాజీనామా చేస్తారని కారణంతో, తిరస్కరించినారు. అప్పుడు ఆయన తేదీ: 28-08-1997 నాటి పత్రం ద్వారా డిమాండ్ నోటీసు ఇవ్వగా, దానికి అదే గతి పట్టగా, అంతిమంగా 1997 సంవత్సరంలోనే, రాజస్థాన్ హై కోర్టులో రిట్ పిటిషను వేయగా, 08-09-2006 నాటి తీర్పు ద్వారా, గౌరవ సింగల్ జడ్జి, తనకు, అనుకూలంగా పరిష్కరించుట జరిగింది.

7. గౌరవనీయ సింగిల్ జడ్జి తీర్పులోని ముఖ్య ఫిర్యాదాంశము , శ్రీ లాల్ మీనా గారి ఐచ్ఛిక పదవీ విరమణ కొరకు చేసిన మనవి మరియు ఉద్యోగుల నిబంధనలలో దాని గురించి ఎటువంటి ఏర్పాటు లేదు, తను రాజీనామా చేయుటకు కారణముగా అయినది. ఈ అభిప్రాయమునకు , ఈ కోర్టువారు ఇచ్చిన జె.కె.కాటన్ స్పిన్నింగ్విల్ మరియు వీవింగ్ మిల్స్ లిమిటెడ్ మరియు యు.పి. ,రాష్ట్రాము[1] తీర్పు

బలం చేకూర్చాలని కోరుతున్నది. మరియు అభిప్రాయ పడినది ఏమనగా ఎక్కడ ఉద్యోగి స్వచ్ఛందంగా రాజీనామా సమర్పిస్తారో సర్వీసు ముగింపు కోరుతారో , యజమానిఅంగీకారం తదుపరి , అన్ని ఇతర అంశములు స్వచ్ఛంద పదవీ విరమణకు లోబడి ఉన్నట్లయితే , అటువంటిది ఐచ్ఛిక పదవీ విరమణ విభాగంలోనికి వచ్చును. తీర్పులోని నిజమైన వివాదాంశములో గుర్తించవలసిన విషయం ఏమంటే , వేయబడిన ప్రశ్నఏమనగా ,ఐచ్ఛికరాజీనామా దృష్ట్యా , ఉద్యోగి యొక్క సర్వీసులు తొలగించిన సందర్భంలో,అట్టి తొలగింపు ఉత్తరప్రదేశ్ ఇండస్ట్రియల్ డిస్ప్యూట్స్ ఏక్టు , 1947, సెక్షన్ – 2(ఎస్)తో కలసి చదువబడిన సెక్షన్ – 6 (ఎస్) యొక్క భావజాలానికి లోబడి తీసుకురాబడిన అటువంటి తొలగింపు కుదింపు క్రిందికి వచ్చును ఏక్టులోని , సెక్షన్–2(ఎస్) లోని నిబంధనల ప్రకారం కుదింపు ఉన్న నిర్వచనంలోకి 'ఐచ్ఛిక విరమణ ' మినహాయించబడింది ఉద్యోగి ఐచ్ఛిక రాజీనామా ఇచ్చి యుండుట వలన మరియు తరువాత తొలగింపు కారణం వలన పరిహారము కోరబడింది. ఈ న్యాయస్థానం, ఈ విషయంలో ఉద్యోగికి వ్యతిరేకంగా అభిప్రాయపడింది. రాజస్థాన్ హై కోర్టు న్యాయమూర్తి కూడా , సంబంధితకాల పరిమితిలో , స్కీమ్ ఉన్నట్టయితే , శ్రీ లాల్ మీనా పెన్షన్ ప్రయోజనములను అవసరమైన సంవత్సరాల సర్వీసు ఉన్నదను విషయంలో ఎట్టి వివాదం లేదని,రికార్డు చేసినారు.

————————————————

1.ఎ.ఐ.ఆర్.1990 ఎస్.సి.1808

8. ఈ తీర్పు వలన నష్టపడిన ఎల్.ఐ.సి. హై కోర్టు డివిజన్ బెంచికి అప్పీలు చేసినారు. అట్టి ప్రయత్నం తేదీ: 16-08-2011 తీర్పులో , కొట్టి వేయుట వలన విఫలమైనది , రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు వి. సిసిల్ డెన్నిస్ సోలోమన్ మరియు . ( 2004) 9 ఎస్.సి.సి. 461 జె.ఎమ్.సింగ్ మరియు ఎల్.ఐ.సి.లకు సంబంధించిన ఈ కోర్టు జడ్జిమెంట్ల ఆధారంగా సమర్పించిన ఎల్.ఐ.సి. [3] వారి వాదన వ్యతిరేకించబడినది.

9. తరువాత కాలంలో, ఎల్.ఐ.సి., ప్రస్తుత అప్పీలు సమర్పించగా, అట్టి దానిలో మరియొక మూడవ జడ్జి అభిప్రాయం నిమిత్తం, ఈ ఉత్తర్వులు ఇవ్వబడినవి.

10. అప్పీలులో బలపర్చిన రెస్పాండెంట్లు , అదే తీరులో అప్పీలుదారుల తరుపున వినిపించిన వాదనలు, కానీ , క్రింది కోర్టులలో వ్యతిరేకించబడి , క్రింద్రి కోర్టుల న్యాయ బద్ధతను గ్రహించుటకు , అమలులో తీసుకురాబడిన పెన్షన్ రూల్స్ మొదటగా అవగాహన చేసుకోవలసిన అగత్యం ఉన్నదని , మా నిర్ణయము.

3. సి. డబ్ల్యూ.పి. నెం. 10157/1996 08.01.2010 నాడు తీర్పు.

11. నిర్వచన సంబంధిత రూలు , 2 నిర్వచనంలో ప్రయోగించిన వివాద భావ ప్రకటనలు , పెన్షన్ రూల్స్ నందు నిర్వహించబడినవి. సంబంధిత రూలు 2 (జె) క్రింది విధంగా తెలపబడుచున్నవి.

" 2 నిర్వచనములు – ఈ రూల్స్ నందు సందర్భం వేరుగా అవసరమైతే తప్ప –

XXXX XXXX XXXX

(జె)" ఉద్యోగి " అనగా , కార్పొరేషన్ సర్వీసులో శాశ్వత ప్రాతిపదికపై , పూర్తి కాలపరిమితి పని మీద,నియమించబడి,ఏ వ్యక్తి, గాని, ఈ రూల్స్ కు బద్ధుడగుటకుఎన్నుకుంటారో వారే, ఈ రూల్స్ మొదలు కాకముందు రిటైర్ అయిన ఉద్యోగి ఇందు చేరరు, మరియు,ఏక్టు క్రింద రెగ్యులేషన్ (2) ప్రకారంగా , ఓరియంటల్ గవర్నమెంట్ సెక్యూరిటీ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ చెందిన పెన్షన్ ఫండ్ నుండి పెన్షన్ ను పొందుతున్న వారు కూడా " .

12. ఏ ఉద్యోగి యొక్క విషయంలో , జంట నిబంధనలు అనగా పెన్షన్ రూల్స్ అమలుకు ముందు రిటైర్ అయినా యెడల , మరియు సిబ్బంది రెగ్యులేషన్ లోబడి పెన్షను తీసుకోనుట , అనునవి సంతృప్తికరమైతే వారు ప్రత్యేక మినహాయింపు అయినట్లు , పైన చెప్పిన క్లాజు చదువుట వలన తెలియుచున్నది. రూల్ 2(ఎస్) క్రింది విధంగా చదువబడుతున్నది :

" 2. నిర్వచనములు –ఈ రూల్స్ నందు,సందర్భం బట్టి వేరుగా అవసరమైతే తప్ప –

XXXX XXXX XXXX XXXX

(ఎస్) " రిటైర్ మెంట్ అనగా:-

(i) ఏక్టుకు లోబడి ఉన్న, 1960 లైఫ్ ఇన్సూరెన్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియాIII వ తరగతి మరియు IV తరగతి ( సర్వీసు నిబంధనలు మరియు షరతులు రివిజన్) రూల్స్ లోని షరతులకు సంబంధించిన రేగ్యులేషన్ (1) లేక సబ్ రేగ్యులేషన్ (2) లేక సబ్ రేగ్యులేషన్ (3) రేగ్యులేషన్ 19, ప్రకారం జరిగినటు వంటిదే రిటైర్ మెంట్:

(ii) ఈ రూల్స్ నందలి రూల్, 31 లోని నిబంధనలు ప్రకారం వాలంటరీ రిటైర్ మెంట్.''

13. ఈ ప్రకారం, రిటైర్ మెంట్ నిర్వచనం రెండు పర్యవసానములు ఆలోచించు చున్నది. మొదటిగా సిబ్బంది రెగ్యులేషన్స్ నిబంధనలకు లోబడి రిటైర్ అయిన వ్యక్తి , పెన్షన్ రూల్స్ లోని నిబంధనలు మాత్రము లోబడిన ఐచ్ఛిక రిటైర్ మెంట్, రెండవది.

14. పెన్షన్ రూల్స్ లోని రూల్ 23 , లోని మరియొక సంబంధిత , నిబంధన ప్రత్యేక గమనింపు చేయవల్సి ఉన్నది. అది క్రింది విధంగా చదువబడుతున్నది :-

> " 3 సర్వీసు కోల్పోవుట – కార్పోరేషన్ సర్వీసు నుండి, రాజీనామా, బర్తరఫ్, తొలగింపు, లేక ముగింపు లేక నిర్బంధ పదవీ విరమణ చేసిన, ఉద్యోగి గత సర్వీసు మొత్తం కోల్పోవల్సి ఉండును, తదను గుణంగా పించనుకు చెందిన ప్రయోజనములు పొదుటకు అర్హులు కాజాలరు."

15. పైన చెప్పిన రూల్స్ చెప్పేది ఏమంటే , రాజీనామా వలన మొత్తం గడిచిన సర్వీసు వదులుకోవాలి,ఆక్రమంలో పింఛను ప్రయోజనములకు అర్హులు కాజాలరు. రూల్సు 31 ' ఐచ్ఛిక రిటైర్ మెంట్ ' ను వ్యవహరిస్తుంది , తొంభై రోజులు తక్కువ కాని వ్రాత పూర్వ నోటీసుతో కూడి , ఇరువది సంవత్సరముల అర్హత పూర్వక సర్వీసు ఉన్నట్లయితే వాటికి అర్హత కల్గిస్తాయి.

16. పరిష్కారానికి వచ్చిన తర్కింపవల్సిన విషయం ఏమనగా , ఇవ్వబడిన వాస్తవ స్థితిలో , రూల్స్ యొక్క గడచిన కాలానికి వర్తింపు యొక్క ప్రభావము. పెన్షన్ రూల్స్ యొక్క వర్తింపు భవిష్యత్కాలపు

వర్తింపు మాత్రమే అయినట్లయితే హక్కు కోరుట కొరకు శ్రీలాల్ మీనా ప్రయత్నం చేసి ఉండేడి వారు అనేది నిస్సందేహము. ఈ అంశాన్ని ఆకళింపు చేసుకొనుటకు , ఖచ్చితంగా, ఈ పెన్షను రూల్స్ ఆధారంగా ఎంత వరకు గడిచిన కాలానికి , వర్తించునో , దానిని, ఈ రూల్స్ వాటి గుణంలో , అవి చందాతో కూడినవి,అట్టి రూల్స్ సమీక్షించవలెను.

17. వివాద రహిత వాస్తవికత ఏమనగా శ్రీలాల్ మీనా మనసులో ఐచ్ఛిక రిటైర్ మెంట్ ఆలోచన పరిభ్రమించిన తారీఖునాడు , వర్తింప చేయు అటువంటి సౌకర్యము సిబ్బంది నిబంధనలలో లేదు. ఆవిధంగా 'ఐచ్ఛిక రిటైర్ మెంట్ ' కలిగిన ఆలోచనా విధానం , పలుమార్లు జరిపిన ఉత్తర ప్రత్యుత్తరముల వలన వెలువడినది, ఆ తారీఖు రోజున అట్టి దానికి న్యాయపరమైన దన్ను లేదు. ఈ పరిస్థితులలో ఆయన ,ఉనికిలో లేని భావన గురించి మాట్లాడినపుడు , ఆయన ఉత్తర్వులకు ఎట్టి స్పందన బయటకు వచ్చుట లేదు. ఈ విషయం ఆకళింపుకు వచ్చి, ఎల్.ఐ.సి.,సర్వీసు విడిచి పెట్టాలని కోరుకుంటూ, ఆ తారీఖు రోజున అనుమతింపదగిన , పదవీ విరమణను ( రెజిగ్నేషన్ ) శ్రీలాల్ మీనా ఆశ్రయించుట జరిగినది. స్టాఫ్ రెగ్యులేషన్స్ లోని సెక్షన్ 3 యొక్క ముఖ్య శీర్షిక 'టెర్మినేషన్ ' ( సర్వీసు ముగింపు ) సంబంధిత నిబంధన ముందు వాడిన ఉచ్చారణ 'సర్వీసు నిర్ణయించుట ' 18 నిబంధనే చేసిన ఉచ్చారణ 'విడిచి పెట్టు లేక కొనసాగవద్దు ' ఈ ఉచ్చారణలుఏ విధంగా అర్థం చేసుకున్నప్పటికి న్యాయపరమైన , మరియు సాధారణ సంభాషణలో , అవి తొలుత ఉద్యోగి పరంగా ఏక పక్ష నిర్ణయము, యజమాని వద్ద ఆయన / ఆమె యొక్క సర్వీసు కొనసాగుఉద్దేశం లేకపోవుటతో సమానం, మరియు లేక యజమాని దానికి అంగీకరించుట , నోటీసు పిరియడుకు లోబడి , అటువంటి, ప్రస్తుత వాస్తవములో, ఉద్యోగి అభ్యర్ధన మీదట మాఫీ చేయబడుట. ఆ రోజున వాడుకలో ఉన్న నిబంధనలు మరియు నియమములు లోబడి , ఆ విధంగా తనంతట తాను అప్పీలు దారుని సర్వీసు నుండి, విడుదల కోరుతూ, సరియైన తేదినాడు తెలివైన నిర్ణయం తీసుకొనుట జరిగినది. ఇది నుండి ఐదు సంవత్సరములలో మా దృష్టిలో ఏమి జరుగునో, ప్రయోజనములు మీద ఎట్టి ప్రభావము ఉండదు ఉద్యోగి ప్రతి వాదిగా జమ అయ్యే ప్రయోజనాలు , ఆయనకు ప్రత్యేకించి , వర్తింపు అయ్యేవి వరకు మాత్రమే, లభించును.

18. మాటల ప్రయోగంలో [4]సందేహం ఉన్నపుడు చట్ట పరమైన నిబంధనలకు స్పష్టమైన అర్థం చెప్పవలసిందేనని చెప్పుట సాధారణమే. ప్రశ్నించబడుతున్న పెన్షన్ నిబంధనలలో ఎటువంటి సందేహం లేనప్పుడు , సాధారణ మాటల కన్న భిన్నంగా ఉన్న వాటికి ఎట్టి ప్రాముఖ్యత అవసరం లేదు. తేదీ : 01-11-1993 నాటి నుండి పెన్షన్ రూల్స్ గతకాల వర్తింపుతో వ్యవహారంలోకి

తేబడినవి. ఆ విధంగా , వారు సర్వీసులో తేదీ: 01-11-1993 నాడు లేక ఆ తరువాత ఉన్న అందరు ఉద్యోగులకు న్యాయసారంగా వర్తింప చేయుదురు. ప్రతివాది అటువంటి వాడు కాదు. ఒకే , ఒక్క మరియొక మెలిక , పెన్షన్ రూల్స్ ఉన్నది. పెన్షన్ రూల్స్ లో నందలి రూల్ 3(1) (ఎ) తేదీ: 01-01-1986 నాడు లేక తదుపరి మరియు తేదీ 01-11-1993 ముందుగా 'రిటైర్ ' అయినట్టి అటువంటి ఉద్యోగుల యోగ్యతకు పరిష్కారము కోరుతున్నది. అటువంటి ఉద్యోగులకు కూడా, వ్రాత పూర్వకంగా ఎంచుకొనుటకు ఒక అవసరం ఉన్నది , ఎల్.ఐ.సి., ( ఉద్యోగుల) పెన్షన్ ఫండ్ లో , తెలియపర్చిన తారీఖు నుండి 120 రోజుల వ్యవధి లోపల , సభ్యుడు అయినట్లయితే పిమ్మట.

4. గ్రండీ మరియు పిన్నిజర్ (1852) 21 ఎల్.జె.ఛా. 405 : పిన్నర్ మరియు ఎవరేట్ (1969)3 అల్. ఇ.ఆర్. 257: " ఒక చట్టంలో ఒక పదం గాని భాష శైలిని గాని వాటి యొక్క అర్థం నిర్ణయించుటకు, ఎప్పుడు వేయవలసిన మొదట ప్రశ్న ఏమంటే , చట్టంలో సందర్భాన్ని బట్టి అటువంటి పదం లేక భాషశైలి యొక్క సహజమైన లేక సాధారణ అర్థం ఏమిటి . అటువంటి అర్థం కొంత ఫలితం వైపు తీసుకుపోయినప్పుడు , అది చట్టం యొక్క ఉద్దేశం కాజలదని అనుకున్నపుడు , పదం లేక భాషశైలికి సరియైన అర్థం కొరకు వెతుకుట మంచిది."

జమ జరిగిన , వడ్డితో సహ మొత్తం ప్రొవిడెంట్ ఫండ్ కు ఇచ్చిన ఎల్.ఐసిన. వారి యొక్క సహాయంతో కలసి, 60 రోజుల లోపల తిరిగి ఇచ్చి వేయవలెను. ఇది ఉండగా , ఆ కాలములో ఎవరైతే రిటైర్ అయినరో అట్టి ఉద్యోగులు , అప్పటికి ఉనికిలో ఉన్న ఉద్యోగ నిబంధనలు లోబడి , ప్రొవిడెంట్ ఫండ్ ప్రయోజనం వాడుకొని ఉన్నట్లయితేఆ నిబంధనలు క్రింద ఎల్.ఐ.సి. యొక్క సహాయం. ఇచ్చిన మేరకు, వారికి కొత్త పెన్షన్ రూల్స్ వర్తింప చేయుటకు , తిరిగి వాపసు చెల్లించవలెను. రూల్ 3(1) (ఎ)లో వ్యక్త పర్చిన భాష 'రిటైర్డ్' అని వివరంగా , అ సందిగ్ధంగా ఉన్నది. 'రెసిగ్నేషను వలె , యజమాని – ఉద్యోగి సంబంధం నిర్ణయించుటకు ఎటువంటి వేరు విధమైన భావ ప్రకటన ఉపయోగించ లేదు. పెన్షన్ రూల్స్ లోని రూల్ 23లో . భావ ప్రకటనలు ,'రాజీనామా '' తొలగించుట ' రద్దు చేయుట వంటి చాలా ఖచ్చితత్వంతో ఉపయోగించబడివి. అదే రూల్స్ లో వివిధ భావ ప్రకటనలు, వివిధ సందర్భాలలో వాడినప్పటికి, ఒకే అర్థాన్ని వాటి అన్నిటికి ఇవ్వలజాము :[5]

5 మెంబెరు , బోర్డు ఆఫ్ రెవెన్యూ మరియు ఆర్థర్ పౌల్ బెంతాల్ (1995) 2 ఎస్.సి.ఆర్. 842: కన్నయ్యలాల్ విషన్దాస్ గిద్వాని మరియు వి. అరుణ దత్తాత్రేయ మెహతా (2001) 1 ఎస్.సి.సి.78: "

ఇది వాస్తవం , ఏమనగా , అదే నిబంధన రెండు వేర్వేరు పదాలు ప్రయోగించనట్లయితే , చూడగానే రెండు వేర్వేరు పదాలను వేరు అర్థంలో వాడినట్లు భావించవలెను. ”

19. అతి ముఖ్యమైన విషయం ఏమంటే ఈ కేసులో ఉద్యోగి రాజీనామా చేసి ఉన్నాడు. పెన్షన్ రూల్స్ అమలులో ఉన్నపుడు ఒక ఉద్యోగి రాజీనామా చేసినపుడు సర్వీసు కోల్పోవుట ఒక పరిణామము అది రూల్-23 , పెన్షన్ రూల్స్ కు లోబడి. మా దృష్టిలో , ప్రతివాదికి పెన్షన్ రూల్స్ వర్తింపు ప్రయత్నం చేయుట అనేది ఒక స్వంత – ఓటమికి చేసే వాదన అగును. ఒక వేళ , పెన్షన్ రూల్స్ వర్తించు సందర్భంలో, మరియు ప్రతివాది వంటి ఉద్యోగి సర్వీసులో ఉండి రిజైన్ కోరుకున్నాడు. మరియు మొత్తం సర్వీసు కోల్పోబడతాడు , ఆక్రమంలో , అతను పెన్షన్ ప్రయోజనాలకు అర్హుడు కాజాలడు. వేరొక విధంగా చెప్పాలంటే , ఈ రూల్స్ అమలు కాలంలో ఉద్యోగి రాజీనామా చేసినట్లైతే , అతను పెన్షన్ కు చెందిన ప్రయోజనాలు కోల్పోబడతాడు అని ధృడమైన అర్థము, అదే ఒక ఉద్యోగి, ఈ రూల్సు అమలు లేనే, లేనపుడు, రాజీనామా ఇస్తే, ఈ రూల్స్ యొక్క ప్రయోజనాలు ఇవ్వబడతాయి.

6. 20. ఈ విషయంలో , న్యాయ పరమైన తీర్పులలోని చర్చ వైపు దృష్టి సారించినట్లయితే వాస్తవమైన మూలాలను దృష్టిలో ఉంచుకుని, ఏ తీర్పునైనా అది నిర్దేశించిన న్యాయ సూత్రాన్ని చదవాల్సి ఉంటుంది , అనునది మా అభిప్రాయము. పంక్తులు , వాక్యములు అక్కడక్కడ చదవకూడదు, ఏ సందర్భంలో అభిప్రాయ వ్యక్తం జరిగిందో డిహార్స్ అటువంటి వాస్తవ మూలాలను వేరు చేయాలి (సి.ఐ.టి. మరియు వి. సన్ ఇంజనీరింగ్ వర్క్స్ ( పి ) లిమిటెడ్ (1992) 4 ఎస్.సి.సి.363 ) ( పైన చెప్పబడిన ).

21. ఈ సందర్భంలో జే.కె. కాటన్ స్పిన్నింగ్ మరియు వీవింగ్ మిల్స్ కంపెని , లిమిటెడ్ కాన్పూర్ [7] కేసులోని తీర్పును పరిగణింపవల్సి వస్తుంది ఆ కేసులో ముఖ్య విషయం ఏమిటి ? తీర్పులో మొదటి పేరాయే విషయాన్ని విశదీకరిస్తున్నది. ఏక్టులోని నిబంధనలు యొక్క భావానికి లోబడి , యజమాని – ఉద్యోగి సంబంధాన్ని నిర్ణయించుట రిట్రె ంచ్ మెంటుగా లెక్కింపబడుతుంది అనేది చూడబడుతున్నది. ప్రశ్నలో ఉన్న ఉద్యోగి సగం తెలివితో వ్యవహరించిన విషయం , ఈ ప్రస్తుత కేసులోని వాస్తవాలు , దృష్ట్యా , మేము ఇంతకు ముందుగానే గమనించాము. మొదట రాజీనామా చేసినాడు. రాజీనామా అనుమతింపబడింది మరియు తదను గుణంగా ఆర్థిక ప్రయోజనాలు అతనికి వచ్చినవి. ఆ తరువాత , 1947 , ఉత్తరప్రదేశ్ ఇండస్ట్రియల్ డిస్పూట్స్ ఏక్టు , 6ఎన్.తో చదవబడిన సెక్షన్ 2 (ఎస్) లోబడిన ‘ రిట్రైంచ్ మెంట్ ’ భావర్థానికి లోబడి , రాజీనామా కోరుట జరిగినది. ‘ రిట్రైంచ్ మెంట్ ’కు నిర్వచనమే , ఉద్యోగి ఐచ్ఛిక రిటైర్ మెంట్ ను స్పష్టంగా మినహాయించినది.

ఉద్యోగి, ఇష్ట పూర్వకంగా రాజీనామా సమర్పించి ఉండి , యజమాని ఉద్యోగి – సంబంధము ముగింపు ' రిట్రెంచ్ మెంట్ ' భావర్ధములోనికి రాజాలదు. ఈ కోర్టు రెజిగ్నేషన్– మరియు రిట్రెంచి మెంట్ మధ్య భేదాన్ని విశ్లేషణ చేసినది. రెజిగ్నేషన్ అనునది ఇష్ట పూర్వకంగా ఇచ్చినది. ఈ సందర్భంలోనే, ఇష్ట పూర్వకంగా ఇచ్చిన రాజీనామా ఇష్ట పూర్వకమైన పదవీ విరమణతో సమానమైనది కానీ రిట్రె ంచి మెంట్ లో ఆవిధంగా కాదు ,అని తెలుసుకోబడినది. అంతకు ఎక్కువ కాదు తక్కువ కాదు. అందుచేత ,మా అభిప్రాయంలో , అడిగినటువంటి ప్రతి పాదనయైన న్యాయపరమైన ప్రతిపాదన కన్నా , హై కోర్టు సింగల్ జడ్జి మరియు డివిజన్ బెంచి , ఈ తీర్పు ఎక్కువగా చదవినట్లు కనిపించు చున్నది. మా సమక్షములో ఉన్న ఈ వివాద సందర్భంలో ఉన్న ముల కారణములు, రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా మరియు ఇంకొకరు మరియు సిసిల్ డెన్నిస్ సోలోమాన్ మరియు ఇంకొకరు ( పైన చెప్పబడిన) చెందిన ఈ కోర్టు యొక్క తీర్పులో చాలా విశదంగా వివరించబడినవి. ఇటువంటి వాస్తవ మూలంతో, ఈ ఉద్యోగులు 1988 సం,, ప్రాంతంలో రాజీనామా చేసినారు. ఆర్.బి.ఐ. పెన్షన్ రెగ్యురేషన్స్ 1990 సం ,,లో అమలులో వచ్చినవి. ఇంతకు ముందు రాజీనామా చేసినా ఉద్యోగులు ఇట్టి పెన్షన్ రూల్స్ తమ కోసం వర్తింపు కోరుట జరిగినది. నిబంధనలలో, రాజీనామా గాని , తొలగింపు గాని లేక రద్దు పర్చుట గాని , ఇంకొకసారి సర్వీసు కోల్పోవుట అనే అటువంటిదే అయిన క్లాజు ఉన్నది. అవసరమైన గమనించవల్సిన విషయములు ఈ క్రింది విధంగా :

" 10. సర్వీసు న్యాయ శాస్త్రములో ,వ్యక్త పర్చిన సూపర్ ఏన్యూయేషన్ ' వాలంటరీ రిటైర్ మెంట్ '" కంపల్సరీ రిటైర్ మెంట్ " మరియు " రెజిగ్నేషన్ "వంటి పదములు అనేక రకాల అర్ధాలు తెలియపర్చు చున్నవి.వాలంటరీ రిటైర్ మెంట్ , మరియు రెజిగ్నేషను, సర్వీసు విడిచిపెట్టుట, ఉద్యోగి యొక్క ఇష్ట పూర్వకచర్యతో కూడి ఉండదు. ఈ రెండింటిలోను ఇష్ట పూర్వక చర్యలు కలిగి ఉన్నప్పటికి,అది వేరుగానిర్వహించబడును వీటిలో ఉన్న ఒక వైవిధ్యం ఏమంటేమ,రెజిగ్నేషన్విషయంలో అది ఎప్పుడైనా సమర్పించవచ్చు , కానీ వాలంటరీ రిటైర్మెంట్ విషయంలో, అది, సూచించిన అర్హతతో కూడిన కాలానికి సర్వీసు పూర్తి చేసిన పిమ్మట మాత్రమే కోరవచ్చును. మిగిలినముఖ్యమైన వైవిధ్యం ఏమంటేమొదటి సందర్భంలో సాధారణంగాపదవీ విరమణ ప్రయోజనములుఇవ్వబడవు,రెండవదాని విషయంలోఅవితిరస్కరింపబడవు. మొదటి దాని విషయంలో నోటీసు గాని , అనుమతి నిబంధన కాలేవు,కానీ రెండవ దాని విషయంలో సంబంధిత యజమాని యొక్క అనుమతి పొందవలసిన నియమము ఉన్నది. రెజిగ్నేషను అనేది ద్వైపాక్షికమైన ఆలోచనైప్పటికీ , అర్హత కల్గిన అధికారి అనుమతితో సాధ్యమౌతుంది, ఐనా, విరుద్ధమైన ప్రకటిత నిబంధనలు సాధారణ రూల్సు ను తప్పించగలవు. పంజాబ్నేషనల్బ్యాంకురెగ్యులేషన్ లోని రెగ్యులేషన్ 20 (2) , సంబంధించి ,

పంజాబ్ నేషనల్ బ్యాంకు మరియు పి.కె. మిట్టల్ (ఎ.ఐ.ఆర్. 1989. ఎస్.సి.1083 ) కేసులో రాజీనామాకొరకు యజమాని యొక్క అనుమతి గాని, తిరస్కృతికి గాని ఎటువంటి నిబంధన లేదనియు, మరియు నోటీసులో ఉదహరించిన తారీఖు నుండి రాజీనామా దానంతట అదే అమలు పొందుతుంది అని అభిప్రాయపడినది. రాజ్యాంగములోని ఆర్టికల్ 217 ప్రకారం , ఒక హై కోర్టు జడ్జి కేసులో,యూనియన్ ఆఫ్ ఇండియా మరియు గోపాల్ చంద్ర మిశ్రా [(1978) 2ఎస్.సి.సి., 301,] లో, అతనికి ఏక పక్షమైన హక్కు లేక ప్రత్యేక అధికారము , ఆఫీసు నుండి రాజీనామా చేయుటకు, మరియు ఆయన రాజీనామా ఆయన ఎన్నుకున్న , ఆయన స్వంత నిర్ణయంపై పేర్కొన్న తారీఖు నుండి అమలు అవుతుంది అని అభిప్రాయం వ్యక్తమైంది. కానీఎక్కడయితే యజమాని, రాజీనామాను అంగీకరించకుండా అధికారాన్ని ఇచ్చే నిబంధన ఉన్నది,కొన్ని సందర్భాలలో, ఉదాహరణకు క్రమ శిక్షణా చర్యలు విచారణలో ఉండగా , యజమాని అటువంటి అధికారాన్ని వినియోగించ వచ్చును.

11. దీనికి విరుద్ధంగా, దేనేష్ చంద్ర సగ్మా మరియు స్టేట్ ఆఫ్అస్సామ్(1997) 4. ఎస్.సి.సి.441) లో గుర్తించినట్లుగా ,గవర్నమెంట్, ఒకప్రభుత్వఉద్యోగినిఅతని కోరికకు వ్యతిరేకంగానైనానిర్భంధంగా రిటైర్చేసే అధికారాన్నితన వద్ద ఉంచుకున్నప్పటికీదానికి అనుగుణంగాప్రభుత్వ ఉద్యోగి ఐచ్ఛికసర్వీసు నుండిరిటైర్ కావడానికి హక్కుకలిగి ఉండును. వాలంటరీ రిటైర్మెంట్ అనేది,చట్టబద్ధమైననియమములు సృష్టించినసర్వీసు సంబంధితషరతు,అయితేరెజిగ్నేషన్ అనేది,ఎటువంటియజమాని –ఉద్యోగి భా ంధావ్యం ఐనాఅది నిక్షిప్తమైన అర్థము ” .

22. మా అభిప్రాయంలో , పైన చెప్పబడిన నియమములు ప్రస్తుత కేసుకు సంబందించిన వాస్తవాలను పూర్తిగా వర్తిస్తాయి, మరియు సంబంధిత న్యాయ నియమములు ఏమంటే , వాలంటరీ రిటైర్మెంట్ అనే విషయం సర్వీసు షరతులో చేరుతుంది. అ చట్టబద్దమైన నిబంధనలు దాన్ని సృష్టిస్తాయి , కానీ రెసిగ్నేషన్ అనేది, ఏక పక్షంగా ఒక యజమాని ఉద్యోగి సంబంధించిన , నిర్ణయం, దాని వలన ఉద్యోగి కట్టు బానిస కారాదు.

23. యూకో బ్యాంక్ మరియు ఇతరులు మరియు సన్వర్ మల్ (2004) 4 ఎస్.సి.సి.412 , కేసులో,ఇటువంటిదే అయినట్టి పెన్షన్ స్కీము , కేసులో ఈ క్రింది విధంగా అభిప్రాయ వ్యక్తికరణ జరిగింది.

“6. నిబంధనలో ఇమిడియున్న పెన్షన్ స్కీము స్వంత–సహాయ పథకం వంటిది అని చెప్పవచ్చును ఇది స్వయంగా ఒక చట్టము, పెన్షన్ ఫండుకు బ్యాంక్ ఒక చందాదారుడు

నియమములోబడి బ్యాంక్,లబ్ధిదారులకు చెల్లింపులు చేయుటకు ధర్మకర్త వద్ద మూలధనము యొక్క లభ్యత, బ్యాంక్ నిశ్చయ పరుచుకోవాలి. లబ్ధిదారులైన ఉద్యోగులకు రెగ్యులేషన్ –3 యొక్క రక్షణ ఉండును. ఈ తేట తెల్లనైనా విషయంలో పైన చెప్పిన రెగ్యులేషన్ , 22 సర్వీసు జప్తు గురించి వ్యవహరిస్తున్నది. రెగ్యులేషన్ ,–22 (1) చెప్పునది ఏమంటే , బ్యాంక్ సర్వీసు నుండి రెజిగ్నేషన్ , సర్వీసు రద్దు చేయుట , తొలగించుట లేక ముగింపు ,వలన అతని మొత్తం గత సర్వీసు కోల్పోవుట,క్రమానుగతంగా పెన్షన్ ప్రయోజనాలకు అర్హుడు కాజాలదు. వేరొక విధంగా చెప్పాలంటే , అటువంటి సర్వీసు రద్దయిన ఉద్యోగి మరియు ఫండ్ నుండి సభ్యత్వానికి రాజీనామా చేసిన ఉద్యోగికి పెన్షన్ స్కీము అర్హత నుండి తొలగిస్తుంది. దీనికి కారణం తెలుసుకోవాలంటే అంత కష్టము కాదు,

సెల్ఫ్ ఫైనాన్సింగ్ స్కీములో ,బడ్జెట్ సహాయం లేనందున,ప్రత్యేక మూలనిధి మినహాయింపు చేయబడినది. ఇటువంటి మూలనిధి ,సభ్యుల ద్వారా వచ్చిన చాలినన్ని చందాలు ద్వారా, ముఖ్యంగా ఆధారితను ఈ కారణం చేతనే, రెగ్యులేషన్ 11 కు లోబడి, ప్రతి బ్యాంకు,గణికుడు( ఎక్ట్ యరీ) చే కాలానుగుణంగా , నిధి యొక్క ఆర్థిక పరిస్థితిపై దర్యాప్తును ఆదేశించవల్సిన అవసరం ఉన్నది,లోటుఆధారంగా,నిధికి బ్యాంక్ సంవత్సరిక సహాయం అందించవల్సిన అవసరం ఉన్నది.రెగ్యులేషన్ 12 నిధి మదుపు చేయు విషయం , కాబట్టి రెగ్యులేషన్ నిధి నుండి చెల్లింపు గురించి వ్యవహరిస్తుంది ,రిటైర్మెంట్ అనేది ,ఇష్టపూర్వకంగా గాని లేక పదవీవిరమణ గానీ,ప్రావిడెంట్ ఫండ్ నియమముల క్రింద రిటైర్మెంట్ మరియు పదవీవిరమణ ప్రయోజనములు మధ్య ఒక సంబంధము ఉన్నది. అర్హతతో కూడిన సర్వీసుపూర్తి చేసిన తర్వాత మాత్రమే పదవీవిరమణ అనుమతించబడును,కానీ పదవి విరమణలో ఆవిధంగా కాదు. అటువంటి పదవీ విరమణ చేసిన వారు, స్వంత డబ్బు చెల్లింపుతో కూడిన పెన్షన్ స్కీము కోరుకున్నట్లైతే,ప్రావిడెంట్ ఫండ్ రూస్సుకి లోబడి, అర్హతతో కూడిన సంవత్సరాలు సంఖ్యతో కూడిన సర్వీసుపూర్తి చేసిన తరువాత అతను సంపాదించిన, జమ అయిన డబ్బులు పొందగలడు. కానీ రిజైన్ చేసిన వ్యక్తి తన ప్రావిడెంట్ ఫండ్ అకౌంటింగ్ లో జమ జరిగిన డబ్బు (అనగా బ్యాంక్ సహాయం) సరిపడా ఉండదు,మరియుఅందువలన రెగ్యులేషన్ 3 రాజీనామా చేసిన ఉద్యోగికి రక్షణ లభించదు. అదే ప్రకారంగా, బర్తరఫ్ కాబడిన ఉద్యోగి విషయంలో ఆయన ఉద్యోగ విరమణ ప్రయోజనాల జప్తు జరగవచ్చును. ఆ క్రమంలో రెగ్యులేషన్ 22 ద్వారా , స్కీము నిర్మాతలు రిటైర్ అయిన వారిని ( రాజీనామా చేసినవారు) బర్తరఫ్ అయిన ఉద్యోగులను దూరంగా ఉంచుట జరిగింది. ఇంకా స్కీములోభాగంగా లబ్ధిదారులకు చెల్లించవలసిన పెన్షన్ మదుపు చేయుటద్వారా జమకాబడుతున్ననిధులపై ఆధారపడి ఉండును : మరియుసరిపడినన్ని నిధులు లేని పక్షంలో ,ఈ

స్కీము సాధ్యపడదు, అందుచేతనే, రెగ్యులేషన్ 22 బర్తరఫ్ చేయబడిన,రాజీనామా చేసిన ఉద్యోగులకు, ఒక అనర్హత సూచన చేయుట జరిగినది. తుదిగా పైన చెప్పిన విధంగా యజమాన్యంచెల్లించు చున్న ,సహాయ ఫండ్ నిధికి ,సహాయం దృష్ట్యా, ఈ స్కీము , పెన్షన్ రెండవ పదవీ విరమణ ప్రయోజనంగా ఉద్దేశించుట జరిగినది. అందుచేత ఈ స్కీముఇంతకు , పూర్వపు ప్రావిడెంట్ ఫండ్ ను కొనసాగింపు మాత్రం కాదు. ఒక నూతన స్కీముగా ,దీని నుండి ,బర్తరఫ్ చేయబడిన ఉద్యోగులను, రాజీనామా చేసిన ఉద్యోగులను దూరంగా ఉంచుట జరిగినది.

7. ఈ స్కీముపై మా విశ్లేషణ దృష్ట్యా మేము ఇప్పుడు ఇరు పక్షాలవారి ప్రవేశ పెట్టిన వాదనలను, నిర్వహించుచూ ముందుకు వెళ్తాము. అప్పీలు దారులైన బ్యాంక్ తరపున రెగ్యులేషన్ 22 లోబడి , సర్వీసు నుండి రాజీనామా చేసిన ఉద్యోగులు, మరియు బర్తరఫ్ కాబడిన , సర్వీసు నుండి తొలగింపబడిన వారు , పెన్షన్ కు అర్హులు కాజాలరు , పెన్షన్ స్కీము ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫండ్,అది సెల్ఫ్ ఫైనాన్సింగ్ నియమముల వలన నియంత్రించబడవలెను , పెన్షన్ స్కీము ప్రవేశ పెట్టబడక ముందు ప్రావిడెంట్ ఫండ్ స్కీము ఉనికిలో ఉన్నది, ప్రస్తుత స్కీము, ఫండ్ లో సభ్యులైన / లబ్ధిదారులు ఐన ఒక తరగతి ఉద్యోగులకు రెండవ పదవీ విరమణ ప్రయోజనం వారికి , ప్రధానం చేసినది పెన్షన్ స్కీములోబడి ఫండ్ లో సభ్యత్వం , యోగ్యత గల సర్వీసు పై ఆధారపడి ఉండదు , ఆర్థిక పరమైన ఇబ్బందులు చూసినట్లైతే , ఈ స్కీముపదవీ విరమణ చేయు ఉద్యోగులకు మాత్రమే చెందునట్లుగా చేయుట ఎందు వలన అనగా ,పదవీ విరమణ అనేది చాలా ఎక్కువ సంవత్సరముల సర్వీసు ముందుగా ఊహించినది కనుక ,రాజీనామా విషయంలో ఒక ఉద్యోగి తాను ఉద్యోగం పొందిన మరునాడే రాజీనామా చేయవచ్చును కానీ , రిటైర్మెంట్ విషయంలో అయితే ,ఉద్యోగికొన్నిసంవత్సరముల సర్వీసు చేయవల్సి ఉంటుంది,మరియు ఆ క్రమంలో ,ఈ స్కీముదానికదే ఒక ప్రత్యేకమైన చట్టం, ప్రతివాది యొక్క సూటులో డిక్రీ ఇవ్వటం వలన హై కోర్టు స్పష్టమైన పొరపాటు చేసింది ఎందు చేతనంటే ఈ స్కీము ప్రతిపాదించిన వాస్తవాలను పరిగణించ లేదు, తేదీ 29-10-1993 నాటి ఐ.బి.ఎ., మరియు ఆల్ ఇండియా బ్యాంక్ ఉద్యోగుల సంఘం , మధ్య జరిగిన ఒప్పందంలోని షరతుల పై పెన్షన్ స్కీము ప్రవేశపెట్టబడినది , అటువంటి ఒప్పందం సర్వీసు నుండి రిజైన్ చేసిన ఉద్యోగులు లేక బర్తరఫ్ / తొలగింపు చేయబడిన ఉద్యోగులను అతి స్పష్టంగా తిరస్కరించుట జరిగినది" .

XXXX XXXX XXXX XXXX XXXX

“9.ఈ అప్పీళ్లలో మాకు విశిష్టత కనబడుతున్నది . సాధారణ వాడుక భాషలో “రెజిగ్నేషన్” మరియు “రిటైర్మెంట్” అను పదములు వేరు అర్థాలు కలిగి ఉన్నవి. ఒక ఉద్యోగి ఎటువంటి సమయంలోనైనా ఆయన నియమించబడిన రెండవ రోజున కూడా రిజైన్ చేయగలరు. కానీ రిటైర్మెంట్ విషయంలోతన వార్థక్యపుము – వయస్సు చేరిన తరువాత మాత్రమే రిటైర్ కాగలరు, మరియు వాలెంటరీ రిటైర్మెంట్ విషయంలో అర్హత పూర్వక సర్వీసు పూర్తి అయిన పిమ్మట మాత్రమే చేయగలరు. రాజీనామా మరియు రిటైర్మెంట్ యొక్క ప్రభావము ఎంతవరకు అంటే ఉద్యోగం నుండి తెగతెంపు వరకు ఉండును, కానీ సర్వీసు చట్టంలో, ఈ రెండు వ్యక్తీకరణలు వేరుగా అర్థం చేసుకోబడుతున్నవి. నిబంధనలకు లోబడి,రెజిగ్నేషన్ మరియు రిటైర్మెంట్ అన్నవి వేరు ఉద్దేశంతో నిర్దేశించబడినవి,మరియు అవి వేరు అర్థాలను నిర్ధేశించును,ప్రస్తుత పెన్షన్ స్కీము గణికుల లెక్కలపై ఆధారితము, ఇది సొంత–ఆర్థిక వనరు స్కీము, అది బడ్జెట్ సహాయంపై ఆధారపడదు, అది స్వతహాగా సంపూర్ణ చట్టము. సర్వీసు నుండి రిజైన్ చేసిన ఉద్యోగులతో పోల్చినట్లైతే రిటైర్ అయిన వారి ప్రావిడెంట్ ఫండ్ లో జమ జరిగిన నిధి చాలా ఎక్కువ, అందుచే రిటైర్ అయిన వారికేముఖ్యంగా రక్షణ, ఇంతకు మించి యజమాని ఉద్యోగి సంబంధం,రెజిగ్నేషన్ వలన పూర్తిగా తెగ తెంపు తీసుకువస్తుంది. కానీ వాలెంటరీ రిటైర్మెంట్, విషయంలో రిటైర్మెంట్ ప్రయోజనాలు గడచిన సర్వీసు దృష్టిలో ఉంచి ఆమోదం కొరకు ఆ బంధం కొనసాగుతుంది. అదేవిధంగా, రెజిగ్నేషన్ ఆమోదం అనేది యజమాని నివేదన మీద ఆధారపడిఉంటుంది, కానీ రిటైర్మెంట్ మాత్రం బ్యాంక్ విధించిన నిబంధనలు , షరతులకు లోబడి, పూర్తి చేసిన సర్వీసును బట్టి ఉంటుంది. రెజిగ్నేషన్ అనేది సర్వీసుతో సంబంధం లేకుండా సమర్పించ వచ్చును. కానీ వాలెంటరీ రిటైర్మెంట్ లో, ఉద్యోగి రిటైర్మెంట్ ప్రయోజనాలకు,అర్హతతో కూడిన సర్వీసు పూర్తి చేసి ఉండాలి. వాలెంటరీ రిటైర్మెంట్ మరియు దాని అనుమతితో పోల్చినట్లయితే, రెజిగ్నేషన్ సమర్పించుటకు వేరు వేరు కొలమానాలు,ప్రమాణాలు ఉన్నవి. రెజైన్ చేసిన ఉద్యోగిని పెన్షన్ నిబంధనలు, పెన్షన్ పొందుటకు అనర్హుడిని చేస్తాయి. ప్రతివాది ఫండ్ లో సభ్యత్వం కోరరాదు. మా దృష్టి కోణంలో సర్వీసు నుండి రెజైన్ చేసిన ఉద్యోగులు మరియు బర్తరఫ్ లేదా తొలగింపు చేయబడినవారు, రెగ్యులేషన్ 22, వారిఅనర్హతకు చెందిన షరతు ఏర్పరచుతుంది. ఈ రెగ్యులేషన్ 22విరుద్ధమైన, అసంజసమైన వర్గీకరణ చేయుచున్నదని,అటువంటి తరగతికి చెందిన ఉద్యోగులను వేరు పరచి,రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 కు విరుద్ధమని, ప్రాతివాదుల తరపున ప్రవేశ పెట్టిన వాదనలో మాకు ఎటువంటి శ్రేష్టత కనిపించుట లేదు. మేము తీసుకొన్న మా దృక్పధాన్ని ఈ కోర్ట్ యొక్క రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు సిసిల్ సోలోమాన్ ( పైన చెప్పిన ) తీర్పు బలపర్చుచున్నది ముగింపు

పలుకుతూ,రెగ్యులేషన్ 22 అనేది ఆరోపించినట్లుగా,శిక్షించే స్వభావం కలది కాదు. అది కేవలం రెజైన్ చేసిన ఉద్యోగి,పెన్షన్ ఫండ్ లో సభ్యుడు కాకుండా చేస్తుంది. ఈ పెన్షన్ స్కీము,పైన పేర్కొన్న విధంగా,రిటైర్ మెంట్ రెండవసారి ప్రయోజనం మాత్రమే కలుగ చేస్తున్నది అందువలన ఆరోపించనట్లుగా ఉద్యోగులపై శిక్షించేదిగా ఉన్నదను ప్రశ్నే తలెత్తదు. ఈ పెన్షన్ స్కీమురిటైర్ అవుతున్న వారికి ఒక మదుపు పెట్టుకొను సదుపాయం కలుగ చేస్తున్నది వారు,వారి సేవింగ్స్ మదుపు చేసుకొనుటకు వారికి అవకాశం ఇవ్వబడింది, వాటి నిబంధనలు,షరతులు, అవి స్వతహాగా అర్హత ప్రమాణమైనది, ఈ స్కీము లోబడని తరగతికి చెందిన ఉద్యోగులు దీనికి అనర్హులు.

24. మనం కేవలం గుర్తించవల్సిన మరియు పైన చర్చించబడిన తీర్పులోని మరియు భారతీయ రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ఆధారంగా, సర్వీసు జప్తుకు చెందిన రెగ్యులేషన్వ్యతిరేకిస్తూ చేసిన వాదన తిప్పి కొట్టబడింది. క్రొత్త రెగ్యులేషన్ లోని నిబంధనలు మరియు ఫండ్ లో సభ్యుడు కావడానికి అనర్హత కలిగించును. అదే విషయం పై మరి కొన్ని తీర్పులు కూడా ఉన్నాయి. కానీ అదనంగా అందులో ఏ మార్గదర్శకాలు చెప్పబడలేదు. అందువలన ఈ క్రింది వాటిని ఉదహరిస్తే సరిపోవును. **ఎమ్.ఆర్.ప్రభాకర్ మరియు ఇతరులు మరియు కెనరా బ్యాంక్ మరియు ఇతరులు** (2012) 9. ఎస్.సి.సి. 671 **మరియు జె.ఎమ్.సింగ్ మరియు లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ మరియు ఇతరులు** ( పైన చెప్పిన ).

25. ఆదర్శప్రాయమైన ప్రభుత్వరంగ సంస్థ యజమానులు యొక్క నియమములు పట్ల ,మరియు పెన్షన్ అనునది ప్రయోజనకరమైన చట్టమని , శ్రద్ధతో గమనించవల్సిన విషయములు కలవు. [12] ఏది ఏమైనప్పటికి, పైన మనం వెల్లడించిన అభిప్రాయం ప్రకారం గుర్తించవల్సినది ఏమంటే , పై అంశాన్ని దయా గుణంతో నిర్ణయించలేము. శాసనకారులు విజ్ఞతతో నిర్ధేశిత తేదీ నుండి , ప్రత్యేక షరతులు , నిబంధనలతో, పెన్షన్ రెగ్యులేషనులు , కొన్ని ప్రయోజనకరమైన నిబంధనలలో తీసుకువచ్చినప్పుడు , మినహాయించబడినకొన్ని అంశములను వాటిని ఇరికించుట ద్వారా , అందులోనికి జత చేయజాలము, ఏమైనా గందర గోళం ఉంటే తప్ప , లేదా వేరు విధంగా అన్వయి ంపతగి ఉంటే తప్ప నిబంధనలను ఏ విధంగా చదువవల్సి ఉన్నదో ఆ విధంగానే చదువవల్సింది. అటువంటి స్కీములు తయారు చేయునపుడు , మనం ఒక ముఖ్యమైన అంశాన్ని గమనించాల్సి ఉన్నది , అవి స్వతహాగా చందాతో, మరియు ఆర్థిక పరమైన చిక్కులతో కూడి ఉన్నది అనేది అతి ముఖ్యమైన విషయం. అటువంటి ఆర్ధిక సంబంధమైన చిక్కులు , చ ందాదారులకు, మరియు ప్రభుత్వానికి కూడా

చెందుతాయి. అందుచేత పరిధి దాటి , ఇటువంటి ప్రయోజనకరమైన స్కీము , శాసన కర్తలు , ఎవరిని ఉద్దేశించి ఇవ్వలేదో అట్టి ఉద్యోగుల వర్తింపుకై సలహా ఇవ్వతగదు.

12 షషికళదేవి మరియు సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా , (2014) 16 ఎస్.సి .సి.,260, అస్గర్ ఇబ్రహిమ్ మరియు అమీన్ మరియు లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (2016) 13 ఎస్.సి.సి. 799.

26. అందువలన , ఈ కేసులో ఆక్షేపించిన ఉత్తర్వులు నిలువ జాలవు అని మా యొక్క అభిప్రాయము మరియు త్రోసిపుచ్చబడవలసినవి , ఈ క్రమంలో ప్రతివాదులు దాఖలు చేసిన రిట్ పిటిషన్లను కొట్టి వేయబడమైనది.

## సి.ఎ.సంఖ్య – 10904/2016

27. అప్పీలు దారుడు తేదీ 13-08-1960 సంవత్సరంలో క్లర్కుగా ప్రతివాది యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ లో చేరినారు , మరియు 32 సంవత్సరములు దీర్ఘకాలం సర్వీసు చేసియున్నారు. కానీ తేదీ 01-10-1993 సంవత్సరంలో ,'కుటుంబ కారణాల ' రీత్యా తన తనంత తాను రాజీనామా సమర్పించినారు , భవిష్యత్ ప్రయోజనాల కొరకు 'కాల పరిమితికి ముందే రాజీనామా' (ప్రీ మేచ్చూర్ రిటైర్మెంట్ ) గా పేర్కొన్నారు. నోటిసు కాలము మాఫీ కూడా కోరుట జరిగింది. తేదీ 30-11-1993 నాడు ఆయన దాఖలు చేసిన రెజిగ్నేషన్ దరఖాస్తు అనుమతించబడింది, ఆ రోజు నుండే అటువంటి రెజిగ్నేషన్ అమలులో ఇవ్వటం జరిగింది , ఆయన జనరల్ ఇన్సూరెన్స్ (టెర్మినేషన్ , సూపర్ ఎన్యూ ఏషన్ మరియు రిటైర్మెంట్ ఆఫ్ ఆఫీసర్స్ మరియు డెవలప్ మెంట్స్టాఫ్) స్కీము. 1976 (క్లుప్తంగా '1976 స్కీము') అధికార పరిధిలో ఉన్నాడు , ఆ స్కీములో వాలెంటరీ రిటైర్మెంట్ అనే ఆలోచనే లేదు. ఏమైనప్పటికి , అప్పీలు దారుడు రాజీనామా చేసినా, పూర్తిగా మూడు సంవత్సరముల తరువాత , క్లాజు 4 (4ఎ) ,చేర్చుట ద్వారా 1976 స్కీముకు సవరణ చేయబడినది. తేదీ 01-11-1993 నాడు వాలెంటరీ రిటైర్మెంట్ స్కీముఅనే ఆలోచన ప్రవేశ పెట్టబడినది. కానీ ఈ క్లాజు తేదీ 01-11-1993 నుండి గడిచిన కాలపు వర్తింపుతో చేయబడినది.

1995 జనరల్ ఇన్సూరెన్స్ (ఉద్యోగుల) పెన్షన్ స్కీమును ( ఇక ముందు 1995 స్కీముగా పేర్కొనబడును) అనుసరించాలనేది ధ్యేయంగా కనిపించుచున్నది.

28. 2011 సంవత్సరములోనే , షీల్ కుమార్ జైన్ మరియు న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ((2011) 12 ఎస్.సి.సి. 197 ) కేసులో ఈ కోర్టు యొక్క న్యాయ పూర్వక తీర్మానము ఈ కొంత మంది ఉద్యోగులకు ఈ స్కీము యొక్క ప్రయోజనాలు ఇవ్వడం జరిగింది. తేదీ. 28-07-2011 నాడు ఈ తీర్పు ఇవ్వడం జరిగినది. మళ్ళీ ఒక సారి , పూర్తిగా రెండు సంవత్సరముల తర్వాత తేదీ 04-04-2013 నాడు 1995 స్కీము ఆధారంగా ,పైన పేర్కొన్న తీర్పు ఆధారం చేసుకొని పెన్షన్ కోరుతూ నివేదించుట జరిగింది.ఆయన నివేదనకు స్పందన లేకుండినది , ఫలితంగా అప్పీలు దారుడు ముంబాయి ఉన్నత న్యాయస్థానంలో రిట్ పిటిషన్ వేయుట జరిగింది. తేదీ 07-04-2016 నాటి ఆక్షేపించబడిన తీర్పులోని షరతులపై బొంబాయి ఉన్నత న్యాయస్థానం ద్విసభ్య ధర్మాసనం , దానిని త్రోసి పుచ్చుట జరిగినది అప్పీలు దారుని కేసురెజిగ్నేషనుకు చెందినదని వాలెంటరీ రిటైర్మెంట్ కాదని,ద్విసభ్య ధర్మాసనం హేతు వాదం చేయుట జరిగింది. అప్పీలు దారుడు తేదీ 01-11-1993కి ముందు రెజిగ్నేషను సమర్పించినారు , కానీ ప్రయోజనాలు పొందుటకు షరతులు ఈ విధంగా ఉన్నాయి.

13. i)ఉద్యోగి తేదీ.01-11-1993 రోజున గాని , లేక తరువాత గాని మరియు ప్రకటిత తేదీ ముందుగా ఉండవలెను. మరియు ii) ప్రకటిత తేదీకి 120 రోజులు (నూట ఇరువది) లోపుగా ఇన్సూరెన్స్ కంపెనీ సహాయం చేసిన ప్రావిడెంట్ ఫండ్ డబ్బు తిరిగి ఇచ్చు సమయంలో జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఉద్యోగుల) పెన్షన్ సభ్యుడుగా చేరుటకు ఉద్యోగి , వాలెంటరీ రిటైర్మెంట్ ను ఇష్టతను కోరుకో లేదు , లేదా డబ్బు తిరిగి ఇచ్చివే లేదు , క్రొత్త పెన్షన్ స్కీము ప్రయోజనం పొందుటకు , ఈ అంశములు ముందు ఆవశ్యకత కలవి.

29. డివిజన్ బెంచి అభిప్రాయాలు కూడా , క్లాజు 4(4ఎ) నిబంధనల ప్రకారం 55 సంవత్సరముల వయసు పూర్తికావాల్సి ఉంది , అనే సంబంధిత వాస్తవం పై , ఆధారపడి ఉన్నది , కానీ అప్పీలు దారుడు , రెజైన్ చేసిన తేదీ లేక దాని ఆమోదించిన రోజుకు 55 సంవత్సరముల వయస్సు కాలేదు , ఈ క్లాజు ఈ క్రింది విధంగా చదువాల్సింది:

"(4ఎ) ఈ క్రింది ఉప – పేరాలో ఉన్న దేనికి సంబంధించక , డెవెలప్మెంటు సిబ్బందికి చెందిన ఒక అధికారి కానీ లేక ఒక వ్యక్తి గాని నిఘా విభాగం పరిష్కారానికి లోబడి, నిఘా వాలెంటరీ రిటైర్మెంట్ కోరుటకు, అనుమతింప వలెను.,–

ఎ) యాభై ఐదు సంవత్సరములు పూర్తి అయినప్పుడు గాని ,
లేదా ఆ తర్వాత ఎప్పుడైనా , 90 రోజుల , వ్రాత పూర్వక నోటీసు నియామకాల అధికారికి తన రాజీనామా కోరవచ్చును: లేక డెవెలప్మెంటు ఉద్యోగుల విభాగానికి చెందిన ఒక అధికారి లేక ఒక వ్యక్తి , వారి వ్రాత పూర్వక అభ్యర్ధన, పైన అటువంటి నోటిసు, నియామకాల అధికారి, పూర్తిగా గాని లేక కొంతమేరకు గాని మాఫీ చేయవచ్చును : లేక

బి) జనరల్ ఇన్సూరెన్స్ బిజినెస్ (జాతీయకరణ) ఏక్టు , 1972 (57/1972) లోని 17 (ఎ) కి లోబడిన, జనరల్ ఇన్సూరెన్స్ (ఉద్యోగులు) పెన్షన్ స్కీము , 1995 లోని పేరా 30 , లో ఉన్నటువంటి నిబంధనల ప్రకారంగా."

30. 1995 స్కీములో, ఆఖరి సంబంధిత అంశము, క్లాజు 22 లో, ఈ క్రింది విధంగా చేర్చబడినది:

" 22 సర్వీసు కోల్పోవుట : ఒక కంపెనీ గాని , లేక కార్పొరేషన్ కు గాని చెందిన ఉద్యోగి , రాజీనామా (రెజిగ్నేషను) లేక బర్తరఫ్ గాని, తొలగించుట గాని లేక ముగింపు గాని లేక (కంపల్సరీ రిటైర్మెంట్) నిర్బంధ పదవీ విరమణ గాని చేసినట్లైతే తన మొత్తం , గత సర్వీసు తన మొత్తం , గత సర్వీసు కోల్పోవును, ఆ క్రమంలో పెన్షన్ ప్రయోజనాలకు అర్హత ఉండదు."

31. అందువలన, రాజీనామా విషయంలో, సర్వీసు కోల్పోవుట అనే అంశము మరలా వచ్చి ఉన్నది.

32. న్యాయ సూత్రములను ఇంకా స్పష్టీకరించుటకు, మనం గమనించవల్సినది ఏమంటే షీల్ కుమార్ జైన్( పైన పేర్కొనట్లుగా), త్రిసభ్య–ధర్మాసనం యొక్క మరియు సుధీర్ చంద్ర సర్కార్ మరియు టాటా ఐరన్ మరియు స్టీల్ కంపెనీ ఎల్ ,టి.డి., మరియు ఇతరులు( 1984) ఎస్.సి.సి.369 , తీర్పును గుర్తింపులోనికి తీసుకున్నది , ప్రతివాది కంపెనీకి చెందిన , నెల వారీ జీతంపై , ఒప్పందంలో లేని ఒక ఉద్యోగి రాజీనామా చేసిన తదనంతరం , ఇరువది తొమ్మిది సంవత్సరముల నిరవధిక సర్వీసు ను నిర్వహించినందుకు 1937 , రిటైరింగ్ గ్రాట్యుటీ రూల్స్ లోబడి , కొంత సొమ్ము గ్యాట్యుటీగా పొందుటకు గాను కోరుట జరిగింది. ఉద్యోగికి ప్రావిడెంట్ ఫండ్ బకాయిలు చెల్లించబడినది. పాట్నా ఉన్నత న్యాయస్థానం ఉద్యోగి విషయ ంలో వ్యతిరేకిస్తూ అభిప్రాయపడినది. ఈ అంశం , ఈ కోర్టుకు

చేరినపుడు, ప్రతివాది – కంపెనీ లేవనెత్తిన వివాదం ఏమనగా , ఉద్యోగి రాజీనామా చేసినారు , సర్వీసు నుండి పదవీ విరమణ కాలేదు. దృష్టప్రవర్తన వలన తొలగించబడిన కారణం వలన తప్పితే , నిబంధన 1(జి) ప్రకారం 'పదవీ విరమణ' (రిటైర్మెంట్ ) ఏ కారణం వలననైనా అది సర్వీసు నుండి ముగింపుగా, నిర్వచించుట గుర్తించాలి. " ఈ ఉద్యోగి తొలగింపు దృష్టప్రవర్తన వలన విడుదల కాబడలేదు. సర్వీసు ముగింపు, రాజీనామా చేయుట వలన కనుక , నిబంధనలు ప్రకారం ,'పదవీ విరమణ ' నిర్వచనం లోబడి అర్హుడౌతాదని నిర్ణయించబడినది. గ్రాట్యుటీ ఏ విధంగా చూడాలి అనే విషయంలో , నిబంధనలు గురించిన అంశములు సంగతమైనవి కాదు.

33. 1939 , రిటైర్మెంట్ గ్రాట్యుటీ , నిబంధనల ప్రకారం రిటైర్మెంట్ కు ఇచ్చిన నిర్వచనం ప్రకారం 'రిటైర్మెంట్ మెంట్ కు ఇచ్చిన నిర్వచనం ఆధారంగా త్రిసభ్య–ధర్మాసనం పైన పేర్కొన్న కేసులో అభిప్రాయం వ్యక్త పర్చినట్లు మేము , అందుచేత , గుర్తించినాము. అట్టి నిబంధన విస్తారమైనది , మరియు అందర్నీ కలుపుకొనేవి , దుష్ప్రవర్తన వలన విడుదలైన తొలగింపు మాత్రం ఇందు చేరరు. అందుచేత, ఈ తీర్పులో ఇంకా ఎక్కువగా చదువవల్సినది ఏమీ లేదు.

34. మేము, ఇంకా చెప్పవల్సింది ఏమంటే, పై చెప్పిన కేసులో, కొన్ని పరిశీలనలు ఉన్నవి అవి ఏమంటే పెన్షన్ మరియు గ్రాట్యుటీ రెండు కూడా రిటైర్మెంట్ ప్రయోజనాలు , మరియు ఒక ఉద్యోగి , ధీర్ఘకాల సర్వీసులో, కొంత వరకునమ్మకమైన సామజిక భద్రత కలిగి ఉండాలి. పారిశ్రామిక సంస్థల వ్యవహారంలో పెన్షను గాని గ్రాట్యుటీ లేక ప్రావిడెంటు ఫండ్ గాని ఏది వుంటే అటువంటిది ఉండాలి. అప్పీలులోని మా ముందు వున్న వాస్తవాలు సందర్భంలో ప్రావిడెంటు ఫండ్ ప్రయోజనం , సంబంధిత కాలం, యొక్క దశలో ఇవ్వదగినది ,ఇవ్వటం జరిగినది. అన్నీ ఒకే సారిగా అనుమతింపలననే నియమం నిబంధనలలో లేదు , కానీ కనీసం వాటిలో ఒక్కటైన అనుమతించాలి , ఒకటి కన్నా ఎక్కువ అనుమతికి నిషేధం, లేనప్పటికి.

35. పైన మేము చర్చించిన మీదట , మేముచెప్పిన మూడు అంశములు అన్ని కూడా అవశ్యమైనవి,అప్పీలు దారుడు ఎటువంటి పరిహారానికి కూడా అనర్హుడు మేము ,ఇంతకు ముందే రిజిగ్నేషనుకు వాలంటరీ రిటైర్ మె ంటుకు ఉన్న భేదాన్ని వివరించుట జరిగినది. కేవలం తనకు తానుగా అప్పీలు దారుడు తనకు రిజిగ్నేషనుకు ప్రిమోచ్యూర్ రిటైర్ మెంటునుగా వర్గీకరణ చేయుట వలన ఎటువంటి ప్రయోజనం లేదు. సర్వీసు కొలుపోవుట గురించి పైన చర్చించిన నిబంధన , ఇక్కడ అన్వయించవచ్చును, మరియు 1976 స్కీము అన్వయించుటను, ఆయన రిజైన్ చేసినపుడు ఆయనకు అవసరమైన వయసు లేదు.

36.మేము, అప్పీలుదారుడు సంవత్సరముల కొలది మిన్నకుండుట గుర్తించాము , షీల్ కుమార్ జైన్ (పైన చెప్పిన )తరువాత, ఈ కోర్ట్ ప్రత్యేకమైన అభిప్రాయంలో ఉండగా ఈ ప్రకారంగా అప్పీలుదారుడు పసలేని వాదన , తన వైపు నుండి చేయుట సరికాదు , ఈ తీర్పు ప్రకటించిన తరువాత కూడా , అప్పీలుదారుడు ఈ విషయం పై పూర్తిగా రెండు సంవత్సరాలు పై బడి నిద్రపోయారు.

37. అందువలన , పరిహారాన్ని కోరుతూ ఈ కోర్ట్ కు వచ్చి పెట్టుకున్న అభ్యర్ధనతో కూడిన అప్పీలు దారుని ప్రయాస , ఖచ్చితంగా ఒక దుస్సాహసం , అది తిరస్కరించబడవల్సింది , మరియు అప్పీలు వ్యతిరేకంగా కొట్టి వేయబడినది.

**<u>ఎస్.ఎల్.పి (సి) సంఖ్యలు :5716-5719/2016</u>**

38. అనుమతి ఇవ్వబడినది.

39. ఈ కేసులో అప్పీలుదారులు , ప్రతివాది –బ్యాంక్ అనగా : ఆంధ్రా బ్యాంక్ ఉద్యోగులు , మూడు నెలల నోటీసు ఇచ్చినా , పిదప 1991 మరియు 1993 విండో పీరియడ్ కాలంలో సర్వీసుకు రాజీనామా ఇచ్చినారు. రాజీనామాకు రకరకాల కారణాలు కలవు. ఈ ఉద్యోగులు , అమలులో ఉన్న, 1982, ఆంధ్రా బ్యాంక్ అధికారుల సర్వీసు నిబంధనలు లోబడి ఉన్నారు. దీనికి చాలా కాలం తదుపరి, ప్రకటించిన తేదీ నుండి అమలుతో , 1995 , ఆంధ్రా బ్యాంక్ (ఉద్యోగుల) పెన్షను నిబంధనలు (క్లుప్తంగా పెన్షను నిబంధనలు) ప్రవేశ పెట్టబడినవి. ఈ కేసులో ఎటువంటి గత కాలపు వర్తింపు కలిగి లేదు. కానీ , తేదీ 01-01-1986 నాడు గాని , పిమ్మట గాని , తేదీ 01-11-1993 తేదీకి ముందుగా,' రెటైర్' అయిన ఉద్యోగులకు పెన్షన్ నిబంధనలు వర్తించును.

40. అప్పీలుదారులు , వాది ఉద్యోగానికి 'రాజీనామా' చేసినప్పటికీ , పెన్షన్ నిబంధనలకు లోబడి , ప్రయోజనాలు కోరినారు. అటువంటి వారు కోరిన కోరిక తిరస్కరించబడినది.

41. అప్పీలుదారులు రెజైన్ చేసినప్పుడు , వాలెంటరీ రిటైర్మెంట్ కు పెన్షన్ నిబంధనలు ఏర్పాటు ఉనికిలో లేవు అనే కారణం దృష్ట్యా , అప్పీలుదారుల పిటిషన్ ను తేదీ 09-10-2015 తేదీ ఉత్తర్వులలోని షరతులతో ,ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ డివిజన్ బెంచ్ , తిరస్కరించుట జరిగినది. గడిచిన రెండో కాలంలో , రిటైర్ అవుతున్న వ్యక్తులకు పెన్షన్ నిబంధనలు అన్వయించుట జరిగిందని , అదే ప్రయోజనం, సర్వీసు నుండి రెజైన్ చేసిన ఉద్యోగులకు ఇవ్వజాలరు ఎమ్.ఆర్.ప్రభాకర్ మరియు

ఇతరులు మరియు కెనరా బ్యాంక్ మరియు ఇతరులలో (పైన చెప్పిన) తీర్పు యొక్క హేతు బద్ధతను వెల్లడించుచున్నది.

42. సందర్భసహితంగా గుర్తించవల్సింది ఏమంటే ఎమ్.ఆర్.ప్రభాకర్ మరియు ఇతరులు , (పైన చెప్పిన) కెనరా బ్యాంక్ ఉద్యోగులకు ఇటువంటి స్కీము విషయంలో వ్యవహరించుట జరిగింది , మరియు వారి అభ్యర్ధన ఏమంటే , రెజైన్ చేసియున్న అటువంటి ఉద్యోగులు వాలెంటరీ రిటైర్మెంట్ గా భావించాలి, ఆ విధంగా పెన్షన్ ప్రయోజనాలకు అర్హత పొందగలరు. ఇది చెప్పితే సరిపోతుంది గాని , మరొక్కసారి వాలెంటరీ 'రిటైర్మెంట్' మరియు 'రెజిగ్నేషన్'అనే ఆలోచన మధ్యఉన్నటువంటి భేదమే ఈ నిబంధన కెనరా బ్యాంక్ ఉద్యోగులను అన్వయించబడుతున్న రెగ్యులేషన్ 1995 పెన్షన్ రెగ్యులేషన్ లోని 2 (వై), రెటైర్మెంట్ నిర్వచనంలోనికి వాలెంటరీ రిటైర్మెంట్ తీసుకురాబడినది, కానీ 'రెజిగ్నేషన్' ఆలోచనను తీసుకురావడం సమంజసం కాదని చెప్పబడినది. చట్టంలో ఏకత్వం మరియు భవిష్యత్తును ఊహించేదిగా ఉండాలి. 'రెజిగ్నేషన్ రిటైర్మెంట్ అనే ఆలోచనను , సర్వీసు న్యాయశాస్త్రము, వేరుగా గుర్తిస్తున్నది , ఈ ఉచ్చారణలు , అదే నిబంధనలలో వేరు అర్ధాలలో వాడబడుతున్నవి,ఈ ప్రయోజనం వర్తింప చేయవీలు కాదని, ఏ విధమైన సందేహం లేదు, ప్రత్యేకంగా, నిబంధనల లోబడి , పెన్షనుప్రయోజనములు కోరుట, రెజిగ్నేషన్అనునది అనర్హతలలో – ఒకటి.

43. అందువలన ఇంతకుముందు , మేము చర్చించిన న్యాయ సూత్రములు , దృష్ట్యా , ఈ అప్పీలు నిష్ఫల మవ్వలసిందే మరియు ఆ ప్రకారంగా ప్రతికూలంగా కొట్టివేయబడినది.

44. పైన చెప్పిన చర్చ యొక్క ఫలితంగా సి.ఎ.సంఖ్య 14739/2015 అనుకూలంగా పరిష్కరించబడగా, సి.ఎ.సంఖ్య 10904/2016 మరియు సి.ఎ.సంఖ్య. 3138 - 3141 వాటి పైన వచ్చిన ఎస్.ఎల్.పి. సంఖ్యలు 5716-5719/2016 మొదలైనవి ప్రతి కూలంగా కొట్టి వేయబడినవి, కోర్ట్ ఖర్చులు ఎవరివి వారే భరించుకోవాలని ఉత్తర్వులు.

45. తీర్మానమునకు ఆ ప్రకారంగా పరిష్కారం ఇవ్వబడింది.

46. ఏమైనప్పటికి , తేదీ 26-11-2015 నాడు సి.ఎ సంఖ్య 14739/2015 లో మధ్యంతర ఉత్తర్వుల వలన ప్రతివాదికి చెల్లించిఉన్న సొమ్ములు, యొక్క తిరిగి చెల్లింపు కోరరాదని, మేము విశదం చేయుచున్నాము.

------ప్రధాన న్యాయమూర్తి

(రంజన్ గొగోయ్)

------- న్యాయమూర్తి

(సంజయ్ కిషన్ కౌల్)

--------న్యాయమూర్తి

(కె.ఎమ్.జోసెఫ్)

న్యూఢిల్లీ,

మార్చి,15,2019

గమనిక : స్థానిక భాషలో అనువదించబడిన తీర్పు , అతడు/ఆమె యొక్క స్థానిక భాషలో అర్థం చేసుకోవడానికి మాత్రమే పరిమితము . ఇది ఏ ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించరాదు. అనువదించిన స్థానిక భాష తీర్పు మూలము ఆంగ్లమున గల తీర్పు మూలము ఆంగ్లమున గల తీర్పు ప్రామాణికమైనది.